క్లుప్తంగా

పుష్పాలంకరణలో పైడితల్లి


పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

విజయనగరం టౌన్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారు మంగళవారం పుష్పా లంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఏడిద రమణ ఆధ్వ ర్యంలో అమ్మవారికి వేకువజామునుంచి పంచామృతాలతో అభి షేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మ వారికి మామిడి పండ్లతో నివేదన చేశారు. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంక టరావు, తాళ్లపూడి ధనుంజయ్, నేతేటి ప్రశాంత్ లు శాస్త్రోక్తంగా పూజాదికాలు చేశారు. మహిళ లు అమ్మవారిని దర్శించి పసుపు, కుంకుమ లను చెల్లించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయం వెనుక ఉన్న వేప, రావిచెట్ల వద్ద దీపా రాధన చేశారు. ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ కె.శిరీష కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సుస్థిరాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో రాధిక

పూసపాటిరేగ: పంచాయతీల్లో సుస్థిరాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ఎంపీడీవో ఎం.రా ధిక సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2030 నాటికి జాతీయ స్థాయిలో సుస్థిరాభివృద్ధి సాధనకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ అభివృద్ధికి తీసు కోవాల్సిన అంశాలపై అవగాహన పెంచుకో వాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి తీసుకో వాల్సిన అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీ ఆర్‌డీ జ్ఞానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

నెల్లిమర్ల: పట్టణంలోని పలు దుకాణాల్లో పోలీ సులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టిన ఆప రేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలకు దగ్గ రలోని షాపుల్లో తనిఖీలు చేపట్టి, వాటిల్లో పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయి స్తున్నదీ లేనిదీ క్షుణ్నంగా తనిఖీ చేశారు. ఎవ రైనా సిగరెట్లు, గంజాయి, మద్యం వంటివి అమ్మినట్లు తెలిస్తే ఊరుకునేది లేదన్నారు.

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని షాపుల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీ సులు తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరంలో ఎటువం టి మత్తు పదార్థాలు విక్రయించరాదని, నిబం ధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఐ.దుర్గాప్రసాద్ హెచ్చరించారు.

హామీలు నెరవేర్చని కూటమిని..

ప్రజల్లో దోషిగా నిలబెడదాం!

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు


సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు

దెంకాడ: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెడదామని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్య క్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని పినతాడివాడ గ్రామంలో సర్పంచ్ లెంక లక్ష్మణరావు ఇంటి వద్ద మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వ ర్యంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బాబు ష్యూరి టీ-భవిష్యత్‌కు గ్యారంటీ పేరిట కూటమి నాయ కులు అనేక హామీలు ఇచ్చారని, ఇప్పుడు అవేవీ అమలు చేయకుండానే అన్ని హామీలు అమలు చేసి నట్లు సీఎం చంద్రబాబు చెబుతుండడం ప్రజలను వంచించడమేనని దుయ్యబట్టారు. నిరుద్యోగ భృతి ఎవరికిచ్చారో చెప్పాలని నిలదీశారు. ప్రతి సభలో ఊగిపోయి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కానప్పుడు ఎందుకు మౌన వహిస్తున్నారో చెప్పాల న్నారు. ప్రజలకు న్యాయం జరిగేంత వరకు వైఎ స్సార్ సీపీ తరఫున పోరాడుతామని, ఎన్నికల హామీలు అమలయ్యే వరకు ఊరుకునేది లేద న్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి హామీలు అమలు చేయకపోవడాన్ని వివరిస్తామన్నారు. శాసనమం డలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యన్నారా యణ హయాంలో చేసిన అభివృద్ధి జిల్లా ప్రజలకు తెలుసునన్నారు. దీనిపై కూటమి నేతల విమర్శలు అవగాహన లోపానికి నిదర్శనమన్నారు. మా పాత్ర లేకుండా ఒక్క శాశ్వత కట్టడమైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని సొంత కూటమి నేతలే బహిష్కరించే పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. విమానాల మీద వచ్చిన వారు మళ్లీ అధికారం పోతే విమా నాలు ఎక్కి వెళ్లిపోతారని, తాము మాత్రం ఎప్పటికీ ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేస్తామన్నారు. భోగా పురం విమానాశ్రయం భూసేకరణ మొదలుకుని, అనుమతుల, శంకుస్థాపన వరకు అప్పటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషిని కేంద్రమంత్రి అంగీకరించారన్నారు. స్థానికసంస్థలను నిర్వీర్యం చేయొద్దని హితవు పలికారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పి.తమ్మునాయుడు, పి.అప్పల నాయడు, జి.సన్యాసినాయుడు, సీహెచ్.సాంబ, ఎంపీపీలు సుధారాణి, కల్యాణి, జెడ్పీటీసీలు లక్ష్మి, సీతామహాలక్ష్మి, పార్టీ నాయకులు మణిదీప్ నాయుడు, ప్రదీప్ నాయుడు, కేవీ సూర్యనారాయ ణరాజు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలకు కేరాఫ్ చంద్రబాబు..

అబద్దాలకు కేరాఫ్ చంద్రబాబు. ఆయన ఓ ప్రణాళికాబద్ధంగా ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. ఈ విషయంలో ఆయ నకు ఆయనే సాటి. వైఎస్సార్ సీపీ హయాంలో 66 లక్షల పింఛన్లు ఉంటే కూటమి వచ్చిన తర్వాత అవి 61 లక్షలు అయ్యాయి. అంటే 5 లక్షల పింఛన్లు తొలగించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడిచినా ఇప్పటికీ కొత్త పింఛన్లు ఇవ్వలేదు. మేనిఫెస్టోలోని హామీలు కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు.



– మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

కూటమి పాలనపై ప్రజల్లో అసంతృప్తి..

వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను పార్టీ పార్లమెంట్ పరిశీలకులుగా నియమించారు. ఈ మేరకు పార్టీ ఆదేశాల మేరకు స్థానిక నాయత్వంతో కలిసి పనిచేస్తా. పాలన గడిచిన ఏడాదికే కూటమి పాలనపై ప్రజల్లో అప్పుడే అసంతృప్తి మొదలైంది. అందరం కలిసికట్టుగా పనిచేసి మన పార్టీకి పూర్వవై భవం తీసుకువద్దాం. మళ్లీ అధికారం తెచ్చు కుందాం.



– పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ కిల్లి సత్యనారాయణ

బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ..

చంద్రబాబు ష్యూరిటీ ఎప్పుడూ మోసానికి గ్యారంటీగా ఉంటుంది. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నికల హామీలన్నీ అమలు చేశారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం మాత్రం గద్దె నెక్కి ఏడాదైనా ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదు. గ్రామీణ ప్రాంతాల్లో టీ షాపుల కన్నా మద్యం బెల్టుషాపులే ఎక్కువగా ఉన్నాయి. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి.. అధికారంలోకి వచ్చి నాక ఏడాదిలో వంద కంపెనీలు తెస్తామన్నారు. ఏడాది గడిచినా కంపె నీలు ఎక్కడ ఏర్పాటు చేశారో తెలీదు. నియోజకవర్గాన్ని అమెరికాలా చేస్తామన్నారు. తీరా ఆమెను కలవాంటే ఐదు ద్వారాలు దాటి వెళ్లాలని వాళ్ల మనుషులే చెబుతున్న పరిస్థితి ఉంది. నెలాఖరు నాటికి పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలి. నెల్లిమర్ల నుంచి రచ్చబండ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం.



–నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్నాయి..

కూటమి ప్రభుత్వ హయాంలో వస్తున్న అధిక కరెంటు బిల్లులు వినియోగదారులకు షాక్‌నిస్తు న్నాయి. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజ ల్లోకి బలంగా తీసుకువెళ్లాలి. కూటమి హామీ లతో ప్రజలు మోసపోయారు. కూటమికి ఓటే సిన చాలామంది ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వస్తుంది. అప్పుడే అభివృద్ధి, సం క్షేమం సమానంగా సాగుతుంది.



– ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు

దేశవ్యాప్త సమ్మె రేపు

విజయనగరం గంటస్తంభం: కేంద్ర ప్రభుత్వం అను సరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మె బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలిం డియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కో–కన్వీనర్ ఎ.జగన్మోహనరావు తెలిపారు. ఇదే విషయమై ఆయన హుకుంపేటలో లారీ ఆఫీస్ వద్ద పలువురు కార్మికులతో కలిసి సమ్మె వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయడంతో పాటు మోటార్ వాహన చట్టం 106(1,2)ను కూడా రద్దు చేయాలని, పెట్రోలు, డీజిలు ధరలు తగ్గించాలని, వాహన రిజిస్ట్రేషన్, రెన్యువల్, లైసెన్స్ సేవలను ఆర్టీవో అధికారులు నిర్వహించాలని, అచ్యుతాపురంలో ఏర్పాటు చేసిన వేదాంత ప్రైవేట్ ఫిట్‌నెస్ సెంటర్‌ను రద్దు చేయా లని, పెంచిన త్రైమాసిక ఫీజులు, ఫెనాల్టీలు, టోల్ గ్రీన్ ట్యాక్స్‌లను ఉపసంహరించుకోవాలని, రవాణా రంగ కార్మికులకు కేరళ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లారీ, ఆటో యూనియన్ నాయకులు శ్రీను, పైడిరాజు, మారయ్య, విజ్జి, లక్ష్మణ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

విజయనగరం ఫోర్ట్: మండలంలో ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు ఆశ కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ తెలిపారు. ఇదే విషయమై ఆమె పలువురు ఆశ కార్యకర్తలతో కలిసి అరుంధతినగర్, గాజులరేగ, పూల్‌బాగ్, కేఎల్ పురం, జొన్నగుడ్డి, లంకాపట్నం, ఇస్మాయిల్ కాలనీ, సంతపేట, ధర్మపురి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు.

నెల్లిమర్ల: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు ఇఫ్టూ, గ్రామిక సంఘం, జ్యూట్ మిల్లు కార్మిక సంఘం ప్రతినిధులు ఎన్.తిరుపతి రావు, కె.రామారావు, సీహెచ్ గోవిందరావు తెలి పారు. ఇదే విషయమై స్థానిక జ్యూట్‌మిల్లు గేటు వద్ద మంగళవారం ఆయా సంఘాల ప్రతినిధులతో సమావేశమై, సమ్మెలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కాళ్ళ అప్ప లసూరి, బేత అప్పారావు, మద్దిల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

విజయనగరం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిష నర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఇదే విషయమై ఆయన నగరంలోని తన కార్యాలయంలో సచివా లయ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలతో మంగళవారం సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగీ, మలేరియా, టైఫా యిడ్, డయేరియా వంటి వ్యాధులు తలెత్తుతాయ ని, ప్రజలు ఆ రోగాల బారినపడకుండా అవగా హన కల్పించాలని తెలిపారు. అలాగే ఫీవర్ సర్వే చేపట్టి జ్వరపీడితులను గుర్తించాలని, ఆ తర్వాత వారికి అవసరమైన వైద్యం, మందులు అందేలా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పక్కాగా నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ప్రజారోగ్య అధికారి కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొ న్నారు.

సంక్షిప్తంగా...

మద్యం విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

విజయనగరం క్రైమ్: మద్యం విక్రయిస్తున్న ఓ మహిళను మంగళవారం అరెస్ట్ చేశామని ఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపారు. విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆమె అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు. అనం తరం ఆమె వద్ద నుంచి పలు మద్యంసీసాలు స్వా ధీనం చేసుకున్నారు.

సన్మానం

విజయనగరం అర్బన్: మహారాజా అటానమస్ కళా శాలలో పూర్వ విద్యార్థి, సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జన రల్ ఆఫ్ పోలీస్ ఆరాధ్యుల శ్రీనివాస్‌ను మంగళ వారం సన్మానించారు. అనంతరం ఆయన తన విద్యార్థి దశ నుంచి ఐజీపీ స్థాయికి ఎదగడంలో ఎదు ర్కొన్న కష్టనష్టాలను విద్యార్థులతో పంచుకుని స్ఫూర్తి నింపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపా ల్ ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: నగరంలోని తపాలా శాఖ కార్యాలయంలో విశాఖ నుంచి కార్యాలయానికి విచ్చేసిన పోస్టల్ అసిస్టెంట్ డైరెక్టర్ కేవీడీ సాగర్‌ను మంగళవారం సత్కరించారు. అంతకుముందు ఆ యన తపాలా శాఖలో అందుబాటులోకి వచ్చిన కొ త్త సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవ లు, సాఫ్ట్‌వేర్ పనితీరును సిబ్బందికి వివరించారు.

వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై అవగాహన

విజయనగరం: స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యా లయంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా సచివాలయ కార్యదర్శులకు మంగళ వారం అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడూ వాట్సాప్ ద్వారా పౌరసేవలు పొందవచ్చని, వాటిని ఏ విధంగా పొందవచ్చునో క్షుణ్నంగా వివరించారు.

38 యూనిట్ల రక్తం సేకరణ


రక్తదానం చేస్తున్న దాతల వద్ద క్లబ్ సభ్యులు

విజయనగరం: రోటరీ సెంట్రల్ క్లబ్ నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా స్థానిక ఎస్ వీఎస్ హోటల్‌లో రక్తదాన శిబిరం మంగళవారం నిర్వహించారు. శిబిరానికి పలువురు దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తం దానం చేశారు. ఈ సం దర్భంగా మొత్తం 38 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ సెం ట్రల్ క్లబ్ ప్రెసిడెంట్ విజయకుమార్ అగర్వాల్, సెక్రటరీ జి.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

10న పీడీఎస్ బియ్యం వేలంపాట

విజయనగరం ఫోర్ట్: జిల్లాలో పలుచోట్ల చేపట్టిన ఆకస్మిక దాడుల్లో పట్టుబడిన పీడీఎస్ బియ్యాన్ని ఈ నెల 10వ తేదీన వేలం వేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె.మధుసూదనరావు ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. మొత్తం 56.32 టన్నుల బియ్యాన్ని బొండపల్లి మండలం, గొట్లాం గన్నీ గొడౌన్ వద్ద భద్రపరిచామని, అక్కడే పదో తేదీన 11 గంటలకు బహిరంగ వేలం ఉం టుందన్నారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొ ని, బియ్యం దక్కించుకోవాలని కోరారు.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

దెంకాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతి సూచికపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి మంగళ వారం శిక్షణ ఇచ్చారు. గతంలో పంచాయతీ అభివృ ద్ధి సూచిక అనే కార్యక్రమం ఉండగా దీనిని సరళీకృ తం చేస్తూ 147 సూచికలు, 227 పాయింట్‌లతో గ్రామ పంచాయతీ స్థాయిలో 17 రకాల డిపార్ట్‌మెం ట్‌ల వివరాలు సేకరించి నమోదు చేశారు. పం చాయతీ పురోగతి సూచికను ఉపయోగించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయ డానికి ఉపయోగిస్తారు. దీనిపై ఇచ్చిన శిక్షణలో మాస్టర్ ట్రైనర్‌గా సీహెచ్ అప్పలనాయుడు వ్యవ హరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, ఎంపీడీవో భవాని, డిప్యూటీ ఎంపీ డీవో డి.శ్రీనివాసరావు, మండల స్థాయి అధికా రులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, డిజిటల్ సహాయకులు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

విజయనగరం ఫోర్ట్: నగర పరిధిలోని మహిళా ప్రాంగణంలో ఉన్న స్వధార్ హోమ్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.కృష్ణప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడి రికార్డులు పరిశీలించి, బాధితులతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. హోమ్‌లో ఆశ్రయం పొందుతున్న వారిని బాగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆశ్ర మంలో ఆశ్రయం పొందుతున్న వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందివ్వడం జరుగుతుం దన్నారు.

జనహృదయ నేత వైఎస్సార్

వాడవాడలా జనహృదయ నేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులంతా ఈ కార్యక్ర మంలో పాల్గొని, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనం తరం జోహార్ వైఎస్సార్.. అమర్‌రహే రాజన్నా అని నినాదాలు చేశారు. ఉచిత విద్యుత్‌తో వ్యవసాయాన్ని పండగగా, జలయజ్ఞంతో బంజరు భూములను సస్యశ్యామ లంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేదలను విద్యావంతులుగా, ఆరోగ్యశ్రీతో పేదల వైద్యానికి భరోసాగా, 108 అంబులెన్స్‌లతో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన మహా నాయకుడు వైఎస్సార్ అని నేతలు కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రతి పేదింటి పెద్దకొడుకులా బాధ్యత వహిస్తూ అనుక్షణం ప్రజల బాగోగుల కోసమే పరితపించిన జనహృదయ నేత మన రాజన్న అని, ఆయన గుడిలేని దేవుడని, రాష్ట్ర ప్రజలెప్పుడూ ఆయనను మరువలేరన్నారు. పాలకులు ఆయనను ఆద ర్శంగా తీసుకోవాలన్నారు.

– విజయనగరం, నెల్లిమర్ల నెట్‌వర్క్


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు


నెల్లిమర్ల: రామతీర్థం జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు


విజయనగరం ఫోర్ట్: ఐదుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్


నెల్లిమర్ల రూరల్: దన్నానపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


భోగాపురం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


పూసపాటిరేగ: కుమిలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు అప్పలనాయుడు తదితరులు


దెంకాడ: పెదతాడివాడలో వైఎస్సార్ అమర్ రహే అని నినాదాలు చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు


విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు


విజయనగరం: జోహార్ వైఎస్సార్ అని నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు


స్వీట్లు, గొడుగులు పంచిపెడుతున్న మాజీ డిప్యూటీ స్పీకరు కోలగట్ల


కేకు కట్ చేస్తున్న నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ, తదితరులు


నెల్లిమర్ల రూరల్: కొండవెలగాడలో జోహార్ వైఎస్సార్ అని నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు


నెల్లిమర్ల: మొయిద జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు